ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-గండీడ్

మండలపరిధిలోని జంగంరెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాలలో గత 10 సంవత్సరాలుగా మధ్యాహ్నం భోజనం నిర్వహిస్తున్న మహిళ కుర్వ మొగులమ్మ ఫిబ్రవరి 1న మధ్యాహ్న భోజనం తయారు చేస్తుండగా ప్రమాదావశత్తు చీరకు నిప్పంటుకొని తీవ్ర గాయాలపాలై జిల్లా ఆస్పత్రిలో ప్రాణాపాయ పరిస్థితుల్లో చికిత్స పొందుతున్నారు. ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు కృష్ణారెడ్డి ద్వారా తెలుసుకున్నటువంటి డైట్ 2005-07 బ్యాచ్, మహబూబ్‌నగర్ కళాశాల ఉపాధ్యాయులు వ్యక్తిగతంగా వారి ద్వారా నిర్వహిస్తున్న స్నేహమయి ట్రస్ట్ ద్వారా రూ. 26 వేలు ఆస్పత్రికి వెళ్లి వారిని పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో వసంతపురం రాజు, రఘురాం శర్మ, కృష్ణారెడ్డి, బిచ్చయ్యగౌడ్, శ్రీను, శివకుమార్, వెంకటేష్, రమేష్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.



ఎల్ఐసీ కార్యాలయం ఎదుట ధర్నా

నవ తెలంగాణ -మహబూబ్ నగర్

ప్రధానమంత్రి నరేంద్రమోదీ అవలంభిస్తున్న కార్పొరేట్ విధానాలతో సామాన్య ప్రజలు ఆందోళన చెందుతున్నట్లు డీసీసీ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి తెలిపారు. కొంతమంది కార్పొరేట్ పెద్దలకు లాభం చేకూర్చేలా ఎల్ఐసీ, ఎస్బీఐ లాంటి సంస్థల్లో పెట్టుబడులు పెట్టించారని పేర్కొన్నారు. ఎల్ఐసీలో పెట్టిన పెట్టుబడితో పాలసీదారులు నష్టపోయారని తెలిపారు. దీనిని నిరసిస్తూ జిల్లా కేంద్రంలోని ఎల్ ఐసీ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ కార్యాలయం నుంచి ర్యాలీగా ఎల్ఐసీ వద్దకు వెళ్లి అక్కడ ధర్నా చేపడుతామని, జిల్లాలోని నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

పండుగలు భక్తిశ్రద్ధలతో చేసుకోవాలి



నవతెలంగాణ- మహబూబ్ నగర్

ప్రజలు పండుగలు, జాతర్లు భక్తిశ్రద్ధలతో చేసుకోవాలని రాష్ట్ర ఎక్సైజ్ క్రీడలు సాంస్కృతిక సమాచార శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఆదివారం వీరన్నపేటలోని చాముండేశ్వరి బోనాల ఉత్సవాలలో పాల్గొన్నారు. అనంతరం హౌసింగ్‌బోర్డ్ కాలనీలో పోచమ్మ ఆలయానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రజలు పండుగలు, జాతర్లు భక్తిశ్రద్ధలతో చేసుకున్నప్పుడే మనం కోరిన కోరికలు తీరుతాయని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని అన్నారు. మంత్రితో పాటు కౌన్సిలర్లు, టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కార్తీక్‌కు అభినందన

నవతెలంగాణ- జడ్చర్ల



మాస్టర్ కేశవ్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో ఆదివారం నిర్వహించిన బ్లాక్ బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్‌లో కార్తీక్ ఉత్తీర్ణత సాధించి బ్లాక్ బెల్ట్ గెలుపొందారు. కరాటేలో బ్లాక్ బెల్ట్ సాధించిన కార్తీక్‌ను సినీ హీరో సుమన్ తల్వార్, బ్లాక్ బెల్ట్‌సర్టిఫికెట్ అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ కేశవ్ కరాటే అకాడమీ ఫౌండర్ కేశవ్‌గౌడ్, రుద్రమ దేవి, చోటుఖాన్, కరాటే అకాడమీ ఫౌండర్ లక్ష్మి, బాల్రాజ్, శివకుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా.. తైక్వాండో విద్యార్థుల బెల్టు గ్రేడింగ్ పరీక్షలు

- గ్రేడింగ్ పరీక్షలో పాల్గొన్న వంద మంది విద్యార్థులు



నవ తెలంగాణ -మహబూబ్ నగర్

జిల్లా కేంద్రంలోని పంచవటి ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఆదివారం జిల్లా తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు తైక్వాండో బెల్టు గ్రేడింగ్ పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జైశ్రీమన్నారాయణ సేవాసమితి రాష్ట్ర అధ్యక్షురాలు అనితరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తైక్వాండోతో ఆత్మవిశ్వాసం పెంపొందుతుందన్నారు. విద్యార్థులు శారీరకంగా ధృడంగా ఉంటేనే చదువులో ముందుంటారని అన్నారు. జిల్లా తైక్వాండో అసోసియేషన్ ఉపాధ్యక్షులు జి.సాయిలు మాట్లాడుతూ.. తైక్వాండో బెల్టు గ్రేడింగ్ పరీక్షల్లో వందమంది విద్యార్థులు పాల్గొనగా ప్రతిభ ఆధారంగా రెడ్‌బెల్టు ఒకరు, బ్లూబెల్టు ఇద్దరు విద్యార్థులతోపాటు మిగతా విద్యార్థులు ఎల్లో బెల్టులు సాధించినట్లు తెలిపారు. వ్యక్తిగత క్రీడాంశాల్లో తైక్వాండో క్రీడకు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. జిల్లా తైక్వాండో విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభచాటి పతకాలు సాధిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా తైక్వాండో అసోసియేషన్ అధ్యక్షుడు దేవిదాస్, ఉపాధ్యక్షుడు జి.సాయిలు, ప్రధాన కార్యదర్శి సురేందర్బాబు, సీనియర్ తైక్వాండో క్రీడాకారులు శంకర్ నాయక్, రాజేష్, రఫీ, సోహైల్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే మహేశ్ రెడ్డి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-గండీడ్

ఉమ్మడి గండీడ్, మహమ్మదాబాద్ మండలాల ఎంపీపీ మాధవి, జెడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో దేశాయిపల్లి ఎక్స్‌రోడ్‌లో ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా కేక్‌కట్ చేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. అనంతరం ఉమ్మడి మండలాల నాయకులు పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపేందుకు భారీ సంఖ్యలో పరిగి నియోజకవర్గానికి తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెంట్యానాయక్, బిక్షపతి, ఆయా గ్రామాల సర్పంచులు కిరణ్, రఘు యాదవ్, నీలేష్ ఎంపీటీసీలు, పీఏసీఎస్ వైస్‌చైర్మన్ లక్ష్మీనారాయణ, పీఏసీఎస్ సింగిల్ విండో డైరెక్టర్ అశోక్‌గౌడ్, కో -ఆప్షన్ మెంబర్ సలీం, సీనియర్ నాయకులు రామచంద్రరెడ్డి, రమేష్‌రెడ్డి, కృష్ణగౌడ్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పాదయాత్రను విజయవంతం చేయండి

- సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాస్

నవతెలంగాణ- కందనూలు

గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో పంచాయతీ యూనియన్ జిల్లా అధ్యక్షుడు బత్తుల వెంక టేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన పాదయాత్రకు సంబంధించిన వాల్‌పోస్టర్ విడుదల చేసి మాట్లాడారు.. ఈ నెల 12న జనగామ జిల్లా పాలకుర్తి నుంచి 28 హైదరాబాద్ ఇందిరా పార్క్ వరకు పాదయాత్ర నిర్వహిస్తున్నామని పాద యాత్రను విజయవంతం చేయాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు కార్మి కుల సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యాయన్నారు. కార్మికుల కనీస వేత నం రూ. 26వేలుతోపాటు పర్మినెంట్ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. జీవో 60ను అమలుచేసి కార్మికులకు ఇచ్చే ఎక్స్‌డే ఇన్సూరెన్స్ పథకాన్ని వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పొదిలె రామయ్య, జిల్లా కో-శాధికారి అశోక్, యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం మల్లేష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తుమ్మ మహేష్, మండలాల అధ్యక్ష కార్యదర్శులు స్వామి, మైబూస్, బాలస్వామి, వేమయ్య, ధర్మానాయక్ పాల్గొన్నారు.



హాత్‌జోడో పై ఆశలు

- ఊరటనిచ్చిన భారత్‌జోడో
- కదిలిన కాంగ్రెస్ నాయకులు
- బాధ్యతలు అప్పగిస్తే.. మరింత ఉత్సాహం
- గెలుపు గుర్రాలపై రేవంత్ ఆరా
- యువతపై దృష్టి



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

రాష్ట్రంలో తలపెట్టిన హాత్‌సే హాత్ జోడో యాత్ర ద్వారా ప్రజలకు దగ్గర కావడానికి కాంగ్రెస్ శ్రేణులు కసరత్తు మొదలు పెట్టారు. సంక్షేమ పథకాలు అధికార పార్టీని గట్టెక్కిస్తాయని నాయకులు చెబుతుంటే ప్రతిపక్ష కాంగ్రెస్ వారు మాత్రం పాలకుల వైఫల్యాలతోపాటు వినూత్నంగా చేపడుతున్న హాత్‌సేహాత్ జోడో కార్యక్రమంతో ప్రజల వద్దకు చేరాలని పార్టీ సిద్ధమవుతోంది. ఈ నెల 6 రాష్ట్రవ్యాప్తంగా చేపట్టే ఈ యాత్ర విజయంపైనే ఆశలు పెట్టుకున్నారు. దేశవ్యాప్తంగా రాహుల్ గాంధీ చేపట్టిన యాత్ర విజయం సాధించడంతో రాష్ట్రంలో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇప్పటికే కొన్ని నియోజకవర్గాల్లో ఈ యాత్ర పట్ల ఏర్పాట్లు పూర్తి చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. పాదయాత్రలతోపాటు గెలుపు గుర్రాలపై అధిష్టానం దృష్టి పెడుతున్నారు. కాంగ్రెస్ నాయకులు ఉమ్మడి జిల్లాలో గెలుపే లక్ష్యంగా పనిచేయాలంటూ రాష్ట్ర నాయకులు చెబుతున్నారు. అందుకు తగ్గట్టుగా ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నా.. ఇంకా కొన్ని వైఫల్యాలు ఉన్నాయి. ఒక వైపు అధికారంకోసం అంచనాలు వేసుకుంటూ.. మరోవైపు ఐక్యతలేక పోవడంతో శ్రేణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గంలో ఐక్యత లేకుండా ఏకతాటిపై పని చేసేందుకు నాయకులను సిద్ధం చేయాల్సి ఉంది. హాత్ సే హాత్‌జోడో యాత్రకు ముందే నియోజకవర్గాల బాధ్యులను ప్రకటించాల్సి ఉంది. ఇప్పటివరకు పలు నియోజకవర్గాల్లో కాంగ్రెస్‌కు చెందిన అభ్యర్థి ఎవరో తెలియాల్సి ఉంది. ముఖ్యంగా వనపర్తి నుంచి యువకుడు శివసేనారెడ్డి పోటీ పడుతున్నా.. మాజీ మంత్రి చిన్నారెడ్డి పోటీలో ఉంటారనే ప్రచారం ఉంది. ఇక్కడ ఎవరూ పోటీచేస్తారో ప్రకటించి ప్రజల దగ్గరకు వెళితే మంచి ఫలితాలు వస్తాయి. గద్వాలలో కాంగ్రెస్‌కు గట్టి నాయకుడు లేరు. ఇక్కడ డీసీసీ అధ్యక్షుడిగా ఉన్న పటేల్ ప్రభాకర్‌రెడ్డికి ప్రజల మద్దతు లేదు. ఇక్కడ మరో నాయకుడికి బాధ్యతలు అప్పగిస్తే.. ఫలితాలు వస్తాయి. మహబూబ్‌నగర్ కాంగ్రెస్ నుంచి చాలా మంది ఆశావాహులు ఉన్నారు. ముఖ్యంగా జిల్లాలోనే అత్యంత సామాజివర్గానికి చెందిన సంజీవ్ ముదిరాజ్ పోటీ పడుతున్నారు. ఇటువంటి వ్యక్తులకు బాధ్యతలు అప్పగిస్తే.. కాంగ్రెస్‌కు పూర్వవైభవం వస్తోంది. జడ్చర్లలో ఎర్రశేఖర్, అనిరుధ్‌రెడ్డి పోటీ పడుతున్నారు. ఇక్కడి త్వరగా బాధ్యతలు అప్పగిస్తే.. ప్రజల ముందుకు వెళ్లే అవకాశాలు ఉన్నాయి. దేవరకద్ర నుంచి డీసీసీ అధ్యక్షుడు జి. మధుసూదన్‌రెడ్డితో పాటు ప్రదీప్‌గౌడ్‌సైతం బరిలో ఉండే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇక కల్వకుర్తి నుంచి ఒకసారి ఎమ్మెల్యేగా గెలిచిన వంశీచంద్‌రెడ్డి ఇప్పుడు ఢిల్లీలో రాహుల్ గాంధీకి ముఖ్యఅనుచరుడుగా ఉన్నారు. ఇక్కడి నుంచి ఎన్ఆర్ఐగా ప్రాచుర్యం పొంది వివిధ సేవా కార్యక్రమాలు చేస్తున్న సుంకిరెడ్డి రాఘవేంద ర్‌రెడ్డి అవకాశం ఇస్తే... గెలుపు సులభతరం అవుతోంది. అతను సైతం కాంగ్రెస్‌లో చేరడానికి సు ముఖంగా ఉన్నట్లు తెలుస్తోంది. హాత్‌సేహాత్ జోడో యాత్రకు ముందే పార్టీలోకి అహ్వానిస్తే.. మంచి ఫలితాలు వస్తాయి. ఇక నాగర్‌కర్నూల్ నుంచి మాజీ మంత్రి నాగం జనార్ధన్‌రెడ్డి బరిలో ఉంటున్నారు. ఇక్కడి నుంచి మరో యువకుడు ముఖ్య నాయకుడి కుమారుడు సైతం పోటీ రంగం సిద్ధం చేసుకుంటున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఎన్నికలకు ఇంకా సమయం ఉన్నా.. రాజకీయ సమీకరణలు వేగంగా మారు తున్నాయి. ప్రజల దగ్గరకు వెళ్లడానికి విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్‌తోపాటు జిల్లాలో బీఎస్పీ, జనసేన, వామపక్ష పార్టీలు బలంగా ఉన్నాయి. గెలుపోటములను నిర్ధారించే విధంగా జిల్లాలో వామపక్ష పార్టీలు ఉన్నాయి. అయితే వీరు ప్రజల ఎజెండా అమలుకోసం ఉద్యమాలు చేస్తూ.. ప్రజల మధ్యన ఉంటున్నారు. వీరంత ఏకతాటిపైకి మతతత్వ బీజేపీయే చిత్తుగా ఓడించే అవకాశాలు ఉన్నాయి.

కుంభకోణాలను బయటపెట్టేందుకు కార్యకర్తలు సిద్ధం కావాలి..

- మాజీ మంత్రి కాంగ్రెస్ నేత నాగం జనార్దన్ రెడ్డి



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

దేశంలో రాష్ట్రంలో జరుగుతున్న కుంభకోణాలను బయటపెట్టి బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల డిపాజిట్లను గల్లంతు చేసేందుకు యువకులు కృషిచేయాలని మాజీ మంత్రి కాంగ్రెస్ నేత నాగం జనార్దన్ రెడ్డి కోరారు. ఆదివారం యువజన కాంగ్రెస్ జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు కోడిదల రాము ఆధ్వర్యంలో పాలెం గుడ్ల, నర్వ, ఖానాపూర్, లట్టుపల్లి, వట్టెం, గంగారం గ్రామాలతోపాటు పలు గ్రామాలకు చెందిన యువకులు సుమారు 150మంది కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన వారికి పార్టీ కండువాలను వేసి ఆహ్వానించారు. అనంతరం వారు. మాట్లాడుతూ.. కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు ఆపదలో అండగా నిలిచేందుకు ఎల్లవేళలా సిద్ధంగా ఉన్నామని ఎవరూ అధైర్య పడొద్దని అన్నారు. పోలీసుల రాజ్యంలో అధికార బీఆర్ఎస్ నేతలు అక్రమంగా కేసులు నమోదు చేయడంతోపాటు బెదిరింపులకు దిగుతున్నారని, వాటిని తరిమి కొట్టేందుకు పార్టీ నాయకులంతా కలిసికట్టుగా పోరాడాలని పిలుపునిచ్చారు. అభివృద్ధి మొత్తం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలోనే జరిగిందని తొమ్మిది సంవత్సరాల పాలనలో అభివృద్ధి జరగకపోగా అవినీతి, అక్రమాలు పెరిగిపోయాయని ఆరోపించారు. తాను వెళ్లి సందర్శించిన తర్వాతే మార్కండేయ ప్రాజెక్టు పనులు ప్రారంభమయ్యాయని ఆరు నెలల్లో పూర్తి చేసేవిధంగా ప్రతి కార్యకర్త అక్కడ వెళ్లి పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ప్రాజెక్టులు, పరిశ్రమలు రైతుల సమస్యలు ఉద్యోగ అవకాశాలు కల్పించి కాంగ్రెస్ ప్రజా రంజకంగా పాలన అందిస్తే ప్రస్తుత ప్రభుత్వాలు తెలంగాణ అమర వీరుల త్యాగాలను వృథా చేశాయని అన్నారు. రాబోయే ఎన్నికలలో బీజేపీ, బీఆర్ఎస్‌ల భరతం పట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గిరిజన హక్కుల కోసం పోరాటమే మార్గం

- నిరుద్యోగ విద్యార్థులకు నిరుద్యోగ భృతి ప్రకటించాలి
- గిరిజన బంధు ఇవ్వాలి
- గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మూడ్ ధర్మానాయక్



నవ తెలంగాణ- కందనూలు

తెలంగాణ గిరిజన సంఘం రెండోజిల్లా మహాసభను ఆదివారం సీఐటీయూ కార్యాలయంలో నిర్వహించారు. మహాసభ సూచికగా గిరిజన సంఘం జెండాను తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎం ధర్మనాయక్ ఎగురవేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో గిరిజనుల వివిధ సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారని సమస్యల సాధనకోసం గిరిజనులు ఐక్యంగా పోరాటంలోకి రావాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గిరిజనులకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తుందని, ఇప్పటికీ గిరిజన నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తామని ప్రకటిస్తూ ఓట్ల కోసం మోసం చేస్తున్నారని ఇది తగదన్నారు. తక్షణమే ఇంటర్, డిగ్రీ, పీజీ చదువుతున్న గిరిజన విద్యార్థులకు నిరుద్యోగ భృతి ప్రకటించాలన్నారు. గిరిజనులకు ప్రకటిస్తున్న సంక్షేమ ఫలాలు అందకుండా నీరుగారిపోతున్నాయన్నారు. కేంద్రం ఇచ్చే నిధులు ఇవ్వకుండా మాడ ఐటీడీఏ సంస్థలు ఉత్సవ విగ్రహాలుగా ఉన్నాయని వాటికి నిధులు కేంద్ర ప్రభుత్వం తక్షణమే కేటాయించాలని డిమాండ్ చేశారు. కేంద్రం ఇచ్చే నిధులను నేరుగా రాష్ట్ర ప్రభుత్వాలకు అందేవిధంగా చూడాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద తెగ లంబాడి తెగవాళ్ల ఆరాధించే దైవం సేవాలాల్ కనుక సెలవు దినంగా ప్రకటించి వారిని చైతన్యపరిచే విధంగా సేవాలాల్ స్ఫూర్తిని ముందుకు తీసుకు వెళ్లేవిధంగా చూడాల్సిన అవసరం ఉన్నదని అందుకోసం సెలవు దినంగా ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం గిరిజన సంఘం జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడిగా జే. శ్రీనివాస్‌నాయక్, ప్రధాన కార్యదర్శి ఎం వెంకట్రాంనాయక్, ఉపాధ్యక్షుడిగా వి. లక్ష్మణ్, కే మహేష్, సహాయకార్యదర్శిగా మానిక్, రాందాస్, అర్చన, శాంతి, నిఖిత, మాణిక్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మెగావత్ వెంకట్‌రాములు, జె శ్రీనివాసులు, కే మహేష్, కే లక్ష్మణ్, బి లక్ష్మణ్. రాందాస్ శాంతి, అర్చన, మాణిక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ సంపద లూటీ

నవ తెలంగాణ- మరికల్

మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో బీఎస్పీ జిల్లా నియోజకవర్గ ఇన్చార్జ్ బొడ్డిగెల శ్రీనివాసులు మాట్లాడుతూ.. అధికార పార్టీ నాయకులు ప్రభుత్వ అసైన్డ్ భూములను అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకోని ప్రభుత్వ సంపదను లూటీ చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ప్రభుత్వ కుంటలు, చెరువులు ఆక్రమించుకుని రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్న వారికి మండల రెవెన్యూ కార్యాలయం అండగా నిలిచిందన్నారు. రోజురోజుకు అధికార పార్టీ నాయకుల కబ్జాల పర్వం కొనసాగుతున్నా కనీసస్పందన లేని జిల్లా రెవెన్యూ యంత్రాంగం ఎవరికోసం పనిచేస్తుందో చెప్పాలన్నారు. మరికల్, జిన్నారం గ్రామాల్లో పేదలకు ఇచ్చిన అసైన్డ్‌భూముల రిజిస్ట్రేషన్ వెనక అధికారపార్టీ నాయకులు ఉన్నారని పూర్తిస్థాయి విచారణ చేయడానికి లోకాయుక్తలో ఫిర్యాదు చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు తిరుపతి, అశోక్, బాల్‌చందర్, నర్సింహ, రామాంజనేయులు తదితరుల పాల్గొన్నారు.

ఆయుధాల ఉత్పత్తి ప్రపంచశాంతికి అవరోధం

- అలరించిన కవి సమ్మేళనం

నవతెలంగాణ- మహబూబ్‌నగర్

ప్రపంచంలో అగ్రదేశాలు ఉత్పత్తి చేస్తున్న ఆయుధాలు ప్రపంచశాంతికి అవరోధంగా మారాయని అఖిల భారత శాంతి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రఘుపాల్ అన్నారు. ఆదివారం జిల్లా పరిషత్ సమావేశంలో కే లక్ష్మణ్ గౌడ్, అనీఫ్, అహ్మద్, ఎస్ఎం ఖలీల్ అధ్యక్షతన కవిసమ్మేళనం ముషార అంశంపై కవిత్వాలను వినిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రపంచంలో అగ్రరాజ్యాల ఆధిపత్యం కోసం దేశాల మధ్య యుద్ధాలు ప్రోత్సహిస్తూ, ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తూ ఆయుధాల వ్యాపారం సాగిస్తున్నారన్నారు. ఈ కారణం చేత 70శాతం పేదలు బలైపోతున్నారని అన్నారు. ప్రపంచం శాంతి మార్గంలో నడవాలంటే ముందు అగ్రరాజ్యాలు ఉత్పత్తిచేస్తున్న ఆయుధాలను ఆపి వేయాలన్నారు. నేడు ప్రపంచాన్ని కుది పేస్తున్న రష్యా, ఉక్రెయిన్ యుధం అగ్రరాజ్యాల కన్ను సన్నల్లో సాగుతుందని అన్నారు. ఈ కవి సమ్మేళనంలో 73మంది కవులు పాల్గొని, ప్రపంచ శాంతి, జాతీయ సమైక్యత, సామ్రాజ్యవాద దోపిడీ, మతసామ రస్యం, భావ ప్రకటన స్వేచ్ఛ, భారత రాజ్యాంగ స్ఫూర్తి, ఆర్థిక అసమానతలు, కులవివక్షత కులదురంకారం, పర్యావరణ పరిరక్షణ, సహజవనరుల దోపిడీ, మహిళలు, ఆదివాసీలు, మైనార్టీల స్థితిగతులపై కవిత్వాల రూపంలో వినిపించారు. ఈ కవి సమ్మేళనంలో జై భారత్ జాతీయ కార్యదర్శి ముస్తాక్ అహ్మద్, యోగా డైరెక్టర్ సీఆర్ సీ ప్రభు, సిటీఫోరం అధ్యక్షుడు జగపతిరావు, కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొత్వాల్, ప్రభుత్వ న్యాయవాది వ్యక్తం జనార్దన్, సీనియర్ న్యాయవాది మనోహర్‌రెడ్డి, డాక్టర్ మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



నేడు హాత్ సే హాత్ జోడో ప్రారంభం

నవ తెలంగాణ -మహబూబ్ నగర్

జిల్లా కేంద్రంలో సోమవారం ఉదయం 10 గంటలకు హాత్ సే హాత్ జోడో కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జి.మధుసూదన్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. హాత్ సే హాత్‌జోడో కార్యక్రమంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఇంటింటికీ వెళ్లి ప్రజలకు వివరిస్తామని తెలిపారు. హాత్ సే హాత్ జోడో కార్యక్రమంలో జిల్లాలోని నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

అంగరంగ వైభంగా బీరప్ప పల్లకీ సేవ

నవ తెలంగాణ- మరికల్

మండల కేంద్రంలో ఆదివారం వైభవంగా బీరప్ప పల్లకీ సేవ నిర్వహించారు. ఐదుసంవత్సరాలకు ఒకసారి జరిగే బీరప్ప దేవుళ్ల గంగ స్నానానికి తీసుకెళ్లి విగ్రహాలను గంగ స్నానం చేయించి, మహిళలు మంగళారతితో, జల్దిబిందెలతో, ఊరేగింపుగా పల్లకిసేవ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఊట్కూరు మండల మాదాసి కుర్వ రాష్ట్ర కార్యదర్శి రాఘవేందర్, పెద్దపోర్ల అధ్యక్షుడు లింగప్ప, బాలకృష్ణ, పెద్ద ఉన్నప్ప, జక్లేర్ ఉప సర్పంచ్ నర్సింహులు, వివిధ మండలాల మాదాసి కుర్వ కుల సభ్యులు పాల్గొన్నారు.

దేవుని తిరుమలాపూర్‌లో టీడీపీ జెండా ఆవిష్కరణ



నవ తెలంగాణ- పెద్దకొత్తపల్లి

మండలం దేవుని తిరుమలాపూర్‌లో ఆదివారం టీడీపీ ఇన్‌చార్జి డాక్టర్ పగడాల శ్రీనివాసులు మండల టీడీపీ అధ్యక్షుడు మైబూస్ ఆధ్వర్యంలో జెండాను ఎగర వేశారు. అనంతరం గ్రామంలో జరుగుతున్న వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలలో పాల్గొని స్వామివారి దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి గ్రామంలో టీడీపీకి పూర్వవైభవం తెచ్చేవిధంగా ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేసి గడప గడపకు తిరిగి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సుధాకర్, కోడేరు మండల అధ్యక్షుడు ఓర్సు రామకృష్ణ, గ్రామ పార్టీ అధ్యక్షుడు బొల్లె నిరంజన్, సీనియర్ నాయకులు నాగేషు, సత్యంనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అంతర్ రాష్ట్ర బండలాగుడు పోటీలు

- ఎద్దుల బల ప్రదర్శన



నవ తెలంగాణ- నర్వ

మండలపరిధి లోని రామపూర్‌లో సిద్దా లింగ మహారాజ్ బ్రహ్మోత్సవాల సందర్భంగా అంతర్ రాష్ట్ర బండ లాగుడు పోటీలు, ఎద్దులబల ప్రదర్శన పోటీలను నిర్వహించారు. ఈ పోటీలను బీజేపీ మండల అ్యక్షుడు ఎం రవీందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాంపూర్‌లో దివ్యక్షేత్రం దినదినాభివృద్ధి చెందుతుందని, ఇక్కడికి శరణు కోరి వచ్చిన భక్తులకు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటే కోరిన కోర్కెలు నెరవేరుతాయని భక్తుల నమ్మకం అన్నారు. అనంతరం బండలాగుడు పోటీలు, ఎద్దుల బలప్రదర్శన పోటీలలో గెలుపొందిన వారికి నగదు ప్రోత్సాహక బహుమతులను అందజేసి సన్మానించారు. అలాగే మండలంలోని రాంపూర్‌లో సిద్దా లింగ మహారాజ్ బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాలకు వివిధ ప్రాంతాలైన కర్ణాటక, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. బ్రహ్మోత్సవాల నేపథ్యంలో దేవాలయాన్ని శోభాయమానంగా అలంకరించారు. ఆదివారం సాయంత్రం రథోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు సుధాకర్ రెడ్డి, సర్పంచ్ సుచరితరాజశేఖర్ రెడ్డి, కోస్గి నాగేశ్వర్‌రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మున్నూరు శేఖర్, ఆలయ కమిటీ సభ్యులు, వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు, మహిళలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





ఊకచెట్టు వాగు వంతెన పనులు ప్రారంభం

కొత్తకోట : కొత్తకోట మండలంలోని అప్పరాల గ్రామంలో ఊగ చెట్టు వాగు వంతెన పనులు ఆదివారం అప్పరాల సర్పంచ్ తో పాటు నాయకులు కలిసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ హిమబిందుశంకర్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుంచి అప్పరాల , తిప్పడంపల్లి మధ్యలో వంతెన లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని దేవరకద్ర ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని తెలిపారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి కాంట్రాక్టర్ దగ్గర మాట్లాడి పనులను ప్రారంభించాలని కాంట్రాక్టును ఆదేశించారు. ఈ సందర్భంగా ఇరుగామాల ప్రజలు ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డికి ఎప్పుడు రుణపడి ఉంటామని చెప్పారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకుడు నరసింహ గౌడ్, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరులో సీపీఎం శిక్షణ తరగతులు

వీపనగండ్ల : ఆత్మకూరు పట్టణంలో ఈ నెల 11,12,13 తేదీలలో సీపీఎం జిల్లా రాజకీయ శిక్షణా తరగతులు నిర్వహించనున్నట్లు సీపీఎం మండల కార్యదర్శి రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు శిక్షణా తరగతులకు మండలంలోని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు, మండల, గ్రామ కమిటీ సభ్యులు, శాఖ కార్య దర్శులు,ప్రజాసంఘాల నాయకులు అధిక సంఖ్యలో హాజరై శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ శిక్షణా తరగతులకు సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు బీ వెంకట్, సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జాన్ వెస్లీ ,అబ్బాస్ సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్ , జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుట్టా ఆంజనేయులు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు.

9న చలో హైదరాబాద్



నవతెలంగాణ - అమరచింత

ఈ నెల 9న చలో హైదరాబాద్ కార్యక్రమానికి అర్హులైన ప్రతి ఒక్కరూ తప్పకుండా రావాలని సీపీఎం జిల్లా నాయకులు బీ వెంకటేష్, ఆర్యన్ రమేష్, ఎస్ అజయ్‌లు అన్నారు. ఆదివారం అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలోని దుంపాయి కుంటలో గుడిసెలు వేసుకొని ఇండ్ల స్థలాల కోసం భూ పోరాటం నిర్వహిస్తున్న నిర్వాసితులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ. సీపీఎం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు.. 9న హైదరాబాదులో ఇందిరా పార్క్ వద్ద ధర్నా కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో లబ్ధిదారులు, నిర్వాసితులు హాజరై ఆ సమస్యలను మాకు పొజిషన్ హద్దులు చూపించాలని, ఇండ్ల స్థలాలు కేటాయించాలని, ఇండ్లు నిర్మించుకునేందుకు రూ.5 లక్షలు మంజూరు చేయాలని తదితర డిమాండ్‌లతో ఈ ధర్నా చేపట్టనున్నట్లు వివరించారు. సమస్యలు పరిష్కారమయ్యే వరకు పోరాటాలకు ప్రతి ఒక్కరూ సిద్ధం కావాలని పిలుపనిచ్చారు. దుంపాయి కుంటలో ఇన్నిరోజుల నిరసన చేస్తూ గుడిసెలు వేసుకొని జీవిస్తున్న మీరంతా తప్పకుండా వచ్చి మీ సమస్యలకు మీరే పరిష్కారించుకోవాలని కోరారు. అదేవిధంగా ప్రతి ఒక్కరూ రాష్ట్రవ్యాప్తంగా వేసుకున్న గుడిసెలు ప్రతి ఒక్కరూ హాజరవుతున్నారని అందరూ ఐక్యంగా అధిక సంఖ్యలో పాల్గొని ధర్నాను విజయవంతం చేయాలని కోరారు.

పనుల్లో నాణ్యత పాటించాలి : చైర్‌పర్సన్



నవ తెలంగాణ - అమరచింత

సీసీరోడ్డు పనుల్లో నాణ్యత పాటించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మ నాగభూషణంగౌడ్ అన్నారు. ఆదివారం అమరచింత మున్సిపాలిటీలో చేపట్టిన సీసీ రోడ్డు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్(టయూఎఫ్ ఐ డీసీ) నుంచి అమరచింత మున్సిపాలిటీకి మంజూరైన నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను పరిశీలించారు.సీసీరోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సంబంధిత కాంట్రాక్టర్లకు సూచించారు. ఆమె వెంబడి టీఆర్ఎస్‌నాయకులుతాటికొండ రమేష్,జింక రవి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బాబూ జగ్జీవన్‌రామ్ వర్ధంతి

నవతెలంగాణ - వీపనగండ్ల

మండల కేంద్రంలో తెలంగాణ దండోరా మండల కమిటీ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్‌రామ్ వర్ధంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి తెలంగాణ దండోరా వ్యవస్థాపక అధ్యక్షుడు మీసాల రాము మాదిగ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగ్జీవన్‌రామ్ చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో తెలంగాణ దండోరా యువసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మీసాల నాగరాజు మాదిగ, తెలంగాణ దండోరా మండల నాయకులు మీసాల శివ, గడ్డ మీద శివ, శివ కుమార్, తెలంగాణ మాదిగ స్టూడెంట్ ఆర్గనైజింగ్ గడ్డమీది రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి రాఘవేంద్ర, జిల్లా నాయకులు మీసాల గంగులు ప్రసాద్ పాల్గొన్నారు.

షర్మిల పాదయాత్రకు మద్దతు



నవతెలంగాణ - వనపర్తి తెలంగాణ వైయస్సార్ పార్టీ అధ్యక్షురాలు షర్మిల చేపట్టిన ప్రజాప్రస్థానం 227వ రోజు పాదయాత్రలో తెలంగాణ వైఎస్ఆర్ పార్టీ వనపర్తి జిల్లా నాయకులు పాల్గొని మద్దతు ప్రకటించారు. ప్రజాప్రస్థానం పాదయాత్ర ప్రస్తుతం వరంగల్ జిల్లాలో కొనసాగుతుంది. ఈ పాదయాత్రలో వనపర్తి జిల్లా నాయకులు లింగారెడ్డి జస్వంత్‌రెడ్డి, వనపర్తి జిల్లా అధ్యక్షుడు కే.వెంకటేశ్వర్లు ,జిల్లా ప్రధాన కార్యదర్శి, బొడ్డుపల్లి సతీష్ కుమార్, జిల్లా యూత్ అధ్యక్షుడు, టీ పరమేష్, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి, అర్ ఆంజనేయులు, జిల్లా నాయకులు, వెంకటేష్, జిల్లా నాయకులు, మాండ్ల రాము, రేవల్లి మండల అధ్యక్షుడు, మహమ్మద్ అన్వర్ , గోపాల్పేట మండల అధ్యక్షుడు, బాలరాజు, నాయకులు పాల్గొన్నారు.

రేపటి నుంచి మూలమల్లలో 'కంటివెలుగు'



ఆత్మకూర్ : మండలంలోని మూలమల్ల గ్రామంలో మంగళవారం నుంచి కంటి వెలుగు వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆరోగ్యశ్రీ సుదర్శన్ గౌడ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమ వారం బాలకృష్ణాపురంలో శిబిరం చివరి రోజు అని ఆ తర్వాత మూల మల్లలో ప్రారంభం అవుతుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

ఆత్మకూరు : ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని నాలుగు వార్డుకు చెందిన బాలకృష్ణయ్య శనివారం రాత్రి మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవికుమార్ యాదవ్ ఆదివారం ఉదయం బాధిత కుటుంబాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం అంత్యక్రియల నిమిత్తం రూ.5000లు ఆర్థిక సాయం అందజేశారు.



రైతులు సహకరించాలి

- కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి

నవతెలంగాణ - వీపనగండ్ల

సింగోటం, గోపాల్దిన్నె రిజర్వాయర్ లింకు కాల్వలో భూములు కోల్పోతున్న రైతులు సహకరించాలని కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి కోరారు. మండలంలోని సంగినేనిపల్లిలో మన ఊరు - మన బడి కార్యక్రమంలో భాగంగా పాఠశాల పునర్నిర్మాణ పనులు పూర్తి కావడంతో భవనాన్ని ప్రారంభోత్సవానికి కొల్లాపూర్ ఎమ్మెల్యే హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు . అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేట్ స్థాయిలో బోధించేందుకు వసతులను కల్పించడం కోసమే మన ఊరు మనబడి కార్యక్రమాన్ని తీసుకురావడం జరిగిందన్నారు దీంతో ఆయా పాఠశాలలో మరుగుదొడ్లు మూత్రశాలలు గదుల నిర్మాణం, విద్యార్థులకు టేబుల్స్ ఆవరణంలో పచ్చని చెట్లతో అహ్లాదకరంగా పాఠశాలను రూపొంది ంచనున్నట్లు పేర్కొన్నారు. గ్రామీణ స్థాయిలో ఉండే ప్రజా ప్రతినిధులు, పాఠశాల ఉపాధ్యాయులు ప్రైవేట్ పాఠశాలలకు విద్యార్థులు వెళ్లకుండా ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేందుకు కృషి చేయాలని కోరారు. ప్రవేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య ఆధునిక బోధన పద్ధతులు విద్యను బోధించడం జరుగుతుందన్నారు రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధి కోసం కృషి చేస్తుందన్నారు కొల్లాపూర్ లో వంద పడకల ఆసుపత్రి, డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. సంగినేనిపల్లిలో ఎస్సీ కాలనీలో డ్రైనేజీ కోసం, లక్ష్మీనరసింహస్వామి దేవాలయానికి రోడ్డు పనులు చేపట్టడానికి ఆన్లైన్లో టెండర్ పిలవడానికి సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఉమ్మడి మండలం ఈ ప్రాంతంలో చివరయాకట్టుకు సాగు నీరు అందిం చేందుకు సింగోటం రిజర్వాయర్ నుంచి గోపాల్ దిన్నె రిజర్వాయర్ వరకు చేపట్టే లింకు కాలువలో భూములు కోల్పోతున్న రైతులందరూ సహకరిస్తే పనులు పూర్తయితే నీరు అందుతుందని అభిప్రాయపడ్డారు. అంతకు ముందు సర్పంచ్ మౌలాలీ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల భోజనం చేయడానికి డైనింగ్ హాల్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కాంపౌండ్ నిర్మాణం కి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే దిష్టికి తీసుకువచ్చారు. ఎమ్మెల్యే మాట్లా డుతూ పనులు చేపట్టేందుకు సానుకూలంగా స్పందించారు. విద్యార్థులు నృత్యాలతో అలరి ంచారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మాధురి కిరణ్ గౌడ్, వీపనగండ్ల ఎంపీటీసీ భాస్కర్‌రెడ్డి, కల్వరాల్ల సర్పంచ్ రఘు నాథ్‌రెడ్డి , సంపత్ రావుపల్లి సర్పంచ్ రామేశ్వరావు, వల్లభా పురం తండా సర్పంచ్ అంజయ్య నాయక్ , తూముకుంట సింగిల్ విండో డైరెక్టర్ భాస్కర్ , ఎంఈఓ లక్ష్మణ్ నాయక్ , ఎంపీడీవో కథలప్ప, పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్, పాఠశాల హెచ్ఎం బాలేశ్వర్, బీ ఆర్ఎస్ మండల అధ్యక్షుడు నారాయణ గౌడ్, అధ్యక్షులు వేణు మాధవ్‌రెడ్డి, నాయకులు సుదర్శన్‌రెడ్డి, మౌలాలీ పాల్గొన్నారు.



వీపనగండ్లలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి

కార్పొరేట్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు

పానగల్ : కార్పొరేట్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు కొనసాగించాలని ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. మండలంలోని చింతకుంట గ్రామంలో "మన ఊరు మన బడి" కార్యక్రమంలో భాగంగా రూ.40.57 లక్షలతో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఎమ్మెల్యే ప్రారంబి ంచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలం గాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభి ంచిన 'మన ఊరు- మన బడి' కార్యక్రమం కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా నిలువనున్నట్లు పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్కో రంగంపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి చేస్తుందన్నారు. వ్యవసాయ రంగ అభివృద్ధి, ప్రాజెక్టుల నిర్మాణం, చెరువులు పునరుద్ధరణ, రైతుబంధు,రైతుబీమా పథకాలను తీసుకు వచ్చిందని సూచించారు. గ్రామాలు, పట్టణాల అభివృద్ధికి పల్లె, పట్టణ ప్రగతికి ఈ కార్యక్రమాలు అమలుతో ఆదర్శం గా నిలిచాయన్నారు.పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన తో పాటు నాణ్యమైన విద్యను అంది ంచడానికే 'మన ఊరు - మన బడి' కార్యక్రమం ప్రారంభి ంచినట్లు చెప్పారు.కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



పానగల్‌లో...



పానగల్‌లో...

నాగర్‌దొడ్డిని అన్నివిధాలా అభివృద్ధి చేస్తా

- ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

నవతలంగాణ - ధరూర్

నాగర్‌దొడ్డిని అన్నివిధాలా అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని నాగర్‌దొడ్డి గ్రామంలో అర్హులైన 289 మంది లబ్ధిదారులకు ఇండ్ల పట్టాలను ఎమ్మెల్యే చేతుల మీదుగా గ్రామస్తులకు పంపిణీ చేశారు. అంతకుముందు గ్రామస్తులు, కుర్వ డోళ్లతో ఎమ్మెల్యేకి ఘనంగా స్వాగతం పలికారు. గ్రామస్తులు ఎమ్మెల్యేకి పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాజకీయ దురుద్దేశంతోనే నాగర్‌దొడ్డి గ్రామాన్ని గతపాలకులు విస్మరించారని విమర్శించారు. దీంతో 2007నుంచి 2015 వరకు ఎకనామికల్ సర్వే చేయలేదని ధ్వజమెత్తారు. మీ ఆశీర్వాదంతో ఎమ్మెల్యేగా గెలుపొందిన తర్వాత నాగర్‌దొడ్డి భూనిర్వాసితులకు నష్టపరిహారం ఇప్పించానని పేర్కొన్నారు. గద్వాల నియోజకవర్గంలో ప్రాజెక్టులు, రిజర్వాయర్ల ద్వారా భూములు కోల్పోయిన భూనిర్వాసితుల త్యాగాలతో నేడు గద్వాల నియోజకవర్గం రెండు పంటలతో సస్యశ్యామలమైందని గుర్తు చేశారు. గత పాలకులు నిర్వాసితులపై చిన్నచూపు చూశరని, కేవలం ఓటుబ్యాంకు రాజకీయాలకు మాత్రమే వినియోగించారని ఆవేదన వ్యక్తం చేశారు. తన వెంట నడిచినందుకే నాగర్‌దొడ్డి గ్రామానికి గత పాలకులు తీవ్ర అన్యాయం చేశారని తెలిపారు. డేటాలో కొందరు నమోదు చేయించుకోలేదని, అలాంటి వారిని గుర్తించి వారికి త్వరలో పట్టాలు ఇస్తామని హామీ ఇచ్చారు. షిఫ్టింగ్ ఛార్జీల కింద ఇటీవలే ఆలూరు నిర్వాసితులకు రూ.17కోట్లు నష్టపరిహారం ఇప్పించామని వివరించారు. ర్యాలం పాడు గ్రామస్తులకు త్వరలో వస్తుందని చె ప్పారు. రెండు, మూడు నెలల్లో నాగర్ దొడ్డి గ్రామ స్తుల కు షిఫ్టింగ్ చార్జీల పరిహారం ఇప్పిస్తానని తెలిపారు. జమ్ములమ్మ అవ్వ ఆశీ ర్వాదంతో పౌర్ణమిరోజు పట్టాల పంపిణీ చేయడం అదృష్టంగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు. కులాలు, మతాల పేరుతో గ్రామాల్లో అలజడులు సృష్టించేందుకు కొందరు తిరుగు తు న్నారని. వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండా లని హెచ్చరించారు. కులాలు, మతాల గొడవలతో అభివృద్ధిలో మళ్లీ వెనక్కి పోతామని స్పష్టం చేశారు. ప్రజలు తిరస్కరించిన తర్వాత గత పాలకులు గద్వాల ప్రాంతాన్ని వదిలేసి వెళ్లారని.. ఎన్నికల సమీపిస్తుండటంతో మళ్లీ కొత్త కొత్త వేషాలతో గ్రామాల్లో తిరుగుతున్నారని ఎద్దేవా చేశారు. అన్ని రంగాల్లో నెట్టెంపాడు, నాగర్ దొడ్డి గ్రామాల అభి వృద్ధికి కృషి చేస్తానన్నారు.కార్యక్రమంలో జిల్లా గ్రంథా లయ చైర్మన్ జంబురామన్ గౌడ్, ఎంపీపీ నజూ మున్నీసాబేగం, జెడ్పీటీసీ పద్మా వెంకటేశ్వరరెడ్డి, వైస్ ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ వెంకట్ రామ్‌రెడ్డి, మండల అధ్యక్షుడు డీఆర్ విజయ్, సర్పంచ్ హుసేనమ్మ, బీఆర్ఎస్ నాయకులు, కార్య కర్తలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.



పోస్టాఫీస్‌లో అకౌంట్ ఓపెన్ చేయాలి

గట్టు : పది సంవత్సరాలలోపు అమ్మాయిలకు సుకన్య సమృద్ధి అకౌంట్ ఓపెనింగ్ చేపించాలని మహబూబ్‌నగర్ పోస్టల్ సూపరింటెండెంట్ ఎస్ వెంకటసాయి సూచించారు. సుకన్య సమృద్ధి యోజన అకౌంట్ ప్రారంభోత్సవ అమృతోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు మాచర్ల పోస్ట్ ఆఫీస్ సిబ్బంది పూలమాల, శాలువాతో సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వీరికి 10ఏళ్ల లోపు అమ్మాయిలు ఉంటే, ఫీల్డ్ అసిస్టెంట్ ల ద్వారా, పంచాయితీ సెక్రెటరీ ల ద్వారా అకౌంట్‌లు ప్రారంభించడానికి సహకారం అందించవలసిందిగా తెలిపారు. అదే విధంగా సుకన్య అమృతోత్సవ కార్యక్రమం కోసం సుకన్య అకౌంట్‌ల కోసం రూ. 15వేలు విరాళంగా సర్పంచ్ సిద్రామప్ప అందజేశారు. అలాగే మాచర్ల లో ఉండే రెండు అంగన్‌వాడీ సెంటర్లను సంప్రదించి సుకన్య అకౌంట్స్ ఓపెనింగ్ మీద శ్రద్ధ పెట్టాలని టీచర్లకు సూచించారు. మాచర్ల ప్రాథమిక పాఠశాలను సందర్శించి అక్కడి హెడ్ మాస్టర్, టీచర్లను సుకన్య సమృద్ధి అకౌంట్ ఓపెనింగ్ విషయములో అమ్మయిల తదండ్రులకు తెలియజేసి అకౌంట్ లు ఓపెన్ చేసేలా కృషి చేయాలన్నారు. ఈ నెల 9 , 10 వ తేదీ లలో భారతదేశం మొత్తం పోస్ట్ ఆఫీసు లలో సుకన్య సమృద్ధి అమృతోత్సవంలో భాగంగా ఆ రెండు రోజులు సుకన్య సమృద్ధి అకౌంట్ లను ప్రారంభించాలన్నారు. అమ్మాయి 10ఏళ్లలోపు ఉండాలి, అమ్మాయి పేరు మీద ఒక ఖాతా కలిగి ఉండాలని, కుటుంబములో ఇద్దరు అమ్మాయిలకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఖాతా ప్రారంభం కేవలం 250/- లతో మొదలవుతుందని, సంవత్సరానికి గరిష్టంగా ఒక లక్ష యాభై వేల రూపాయలు డిపాజిట్ చేయడానికి అవకాశం ఉంటుందని సూచించారు. ఈ ఖాతా పై వడ్డీ రేటు 7.6% చక్ర వడ్డీ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఖాతా ప్రారంభం నుంచి 15 ఏళ్ల పాటు డిపాజిట్ చేసే అవకాశం ఉందన్నారు. ఆ తర్వాత 21 సంవత్సరాల తరువాత పూర్తి నగదు ఉపసంహరణకు అవకాశం ఉందని వివరించారు. మధ్యలో 18 ఏళ్ల తరువాత ఖాతాలోనీ సొమ్ములో 50శాతం తీసుకోవడానికి అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఈ సుకన్య సమృద్ధి యోజన ఖాతాలో సంవత్సరానికి రూ.3000 వేలు జమ అయితే, 15 సంవత్సరలకు రూ. 45వేలు ఇందుకు వడ్డీ 82593/- లతో అసలు కలిపి రూ. 127593/-లు అందుంతుందని వివరించారు. నెలకు 1000/-లు మాదిరి సంవత్సరంకు రూ.12000/- 15సంవత్సరాలకు రూ. లక్ష 80వేలు అవుతుంది. ఇందుకు వడ్డీ 3లక్షల 30వేల 373/- లతో పాటు అసలు కలిపి 5లక్షల 10వేల 373/-లు 21 సంవత్సరాల తర్వాత అందుంతుందని తెలిపారు. 9, 10వ తేదీ జరిగే సుకన్య సమృద్ధి అకౌంట్ అమృతో స్తావన్నీ చాలా ఎక్కవ అకౌంట్‌లు ప్రారంభించాలని అన్నారు . కార్యక్రమంలోని ఎంపీడీవో చెన్నయ్య సర్పంచ్ సిద్రామప్ప, చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

శివస్వాములకు అన్నదానం

ధరూర్ : గద్వాల మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ నందిన్నె ప్రకాష్‌రావు ఆధ్వర్యంలో నందిన్నె శివ స్వాములకు మీసేవ సెంటర్ మౌలాలీ ఏటా మాదిరిగానే ఈ సంవత్సరం కూడా అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు , యువకులు పాల్గొన్నారు. అన్నదాన ఏర్పాటు చేసిన దాతకు, ఆయన కుటుంబ సభ్యులకు ఆ శ్రీశైల భ్రమరాంబిక మల్లి కార్జునస్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని స్వాములు కోరారు.

అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే



ధరూర్ : గద్వాల పట్టణంలో జమ్మి చెడు జమ్ములమ్మ బ్రహ్మోత్స వాలు , జాతర పౌర్ణమి సందర్భం గా చైర్మన్, ఈవో, వేద బ్రాహ్మణులు ఎమ్మెల్యే దంపతులకు పూర్ణకు ంభంతో స్వాగతం పలికారు. నడిగడ్డ ఇలవేల్పు అమ్మవారికి ఎమ్మెల్యే దంపతులు బండ్ల జ్యోతి, కృష్ణమోహన్ రెడ్డి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆలయంలో ఎమ్మెల్యే దంపతులు అభిషేకం ప్రత్యేకపూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకుని ఆశీస్సులు పొందారు. పరశు రాముడు స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏటా మాదిరిగానే ఈ సారి కూడా అంగరంగ వైభ వంగా అమ్మవారి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో అమ్మవారి ఒక పుణ్యక్షేత్రం వలె అభివృద్ధి చెందే విధంగా కృషి చేస్తామన్నారు. త్వరలో అష్టాదశ విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. జమ్ములమ్మ అమ్మవారి ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్ర, గద్వాల నియోజకవర్గ ప్రజలందరికి రైతులకు వ్యవసాయ రంగంలో పాడి పరిశ్రమలు, అన్ని వ్యాపారాలు దినదినాభివృద్ధి చెందాలని, సుఖ సంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని మన స్ఫూర్తిగా అమ్మవారిని కోరుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పద్మా వెంకటేశ్వర రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ సతీష్, ఆలయ కమిటీ డైరెక్టర్స్ మాధవి, ఓం ప్రకాష్, అభిలాష్, ఈవో కవిత, భక్తులు పాల్గొన్నారు.

వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలి



ధరూర్ : వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని సంపత్ కుమార్ కోరారు. అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న తరుణంలో వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు కృషి చేయాలని మల్లు భట్టి విక్రమార్కను కోరారు. శాసన సభ సమావేశాల్లో వాల్మీకుల తరపున అసెంబ్లీలో మాట్లాడి బిల్లు ప్రవేశపెట్టే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తీ సుకురావాలని కోరారు. కార్యక్రమంలో అలంపూర్, గద్వాల్ వాల్మీకి నాయకులు పాల్గొన్నారు .

బీఎస్పీతోనే సమాజాభివృద్ధి

గట్టు : బీఎస్పీతోనే సమాజాభివృద్ధి అని గద్వాల నియోజకవర్గం అధ్యక్షుడు రాజు , మండల అధ్యక్షుడు వాసు అన్నారు. ఆదివారం మండలంలోని చాగదోని గ్రామంలో పర్యటిం చారు. అనంతరం గ్రామంలో నెలకొన్న సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బహుజన సమాజం బాగు పడాలి అంటే అది బహుజన సమాజ్ పార్టీతోనే సాధ్యం అని అన్నారు. అదే విదంగా బహుజన సమాజ్ పార్టీ సిద్ధాంతాలను వాళ్లకు వివరించారు.



నవతెలంగాణ
నాగర్‌కర్నూలు
3
సోమవారం 6 ఫిబ్రవరి 2023



వధూవరులను ఆశీర్వదించిన ఎంపీపీ



నవ తెలంగాణ- పెద్దకొత్తపల్లి

మండల కేంద్రంలోని పూల మల్లారెడ్డి పంక్షన్ హల్ లో ఆదివారం జరిగిన వివాహ మహోత్సవానికి మండల కేంద్రంలోని శ్రీమాత జనరల్ స్టోర్ యజమాని చిగుళ్లపల్లి శ్రీనివాస్‌శోభారాణి దంపతుల ఆహ్వానం మేరకు వారి కుమారుడు సి.ధర్మతేజ,వాసవిల వివాహనికి ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ హాజరై నూతన దంపతులపై అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వెన్నచర్ల ఎంపీటీసీ రవికుమార్, పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు.

7న వెంకటేశ్వరస్వామి ఆలయానికి అహోబిలం పీఠాధిపతి రాక

బిజినపల్లి -నవతెలంగాణ



మండల పరిధిలోని పాలెం వెంకటేశ్వరస్వామి ఆలయానికి ఈ నెల 7న అహోబిలం పీఠాధిపతి స్వామి వారు విచ్చేస్తున్నట్లు ఆలయ ఈవో రంగారావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. స్వామివారి ఆలయానికి విచ్చేసి భక్తులకు మంగళ శాసనములు ఇచ్చుటకు ఒకటి గంటల నుంచి ఉంటారని భక్తులు, అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని సూచించారు.

రేణుక ఎల్లమ్మ ఆలయంలో పూజలు



నవతెలంగాణ -వంగూరు

అచ్చంపేట నియోజకవర్గం మండలం ఎల్లమ్మ రంగాపూర్‌లోని రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద కాంగ్రెస్ డీసీసీ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పాల్గొని ప్రత్యేకపూజలు చేసి అనంతరం రూ. 10,116 విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీబీఎం ట్రస్ట్ చైర్మన్ అమ్రాబాద్ మండల జడ్పిటిసి డాక్టర్ అనురాధ కాంగ్రెస్ మండల అధ్యక్షులు పండిత్‌రావు, ఎంపీటీసీ రమేష్ గౌడ్, జనార్ధన్, పాండురంగారెడ్డి, కాంగ్రెస్ శ్రేణులు యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 7న చలో అసెంబ్లీ



నవతెలంగాణ -కందనూలు

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రవాణారంగ కార్మికులకు సంక్షేమ బోర్డు సాధనకోసం ఈనెల 7న చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో జరిగిన జనరల్‌బాడీ సమావేశంలో ఆయన కార్మికవర్గానికి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 20లక్షల మందికిపైగా పనిచేస్తున్న రవాణారంగా కార్మికులకు సంక్షేమబోర్డు లేదని, ఫలితంగా గాయపడిన అంగవైకల్యం అనారోగ్యం పాలైన ఎటువంటి సహాయం ఉండడం లేదు అని ఆయన అన్నారు. దేశవ్యాప్తంగా ఏ ఐ ఆర్‌టీ డబ్ల్యూ ఎఫ్ దేశవ్యాప్తంగా రవాణరంగ కార్మికులపై సర్వే నిర్వహించి దాదాపు 1200 పేజీలను అప్పటి ప్రధానమంత్రికి 2007లోనే సమర్పించింది కానీ ఆ నివేదికని సమర్పించి 15 సంవత్సరాలు దాటిన ఇప్పటివరకు ఆ నివేదిక పైన చర్చించలేదని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా తెచ్చిన మోటార్ వాహనాల చట్టాన్ని 2019 తీసుకు వచ్చి మొత్తం రవాణా రంగాన్ని విచ్చిన్నం చేసిందని ఆయన అన్నారు. అదేవిధంగా కార్మికులకు జిల్లా కేంద్రాల్లో పట్టణ ప్రాంతాల్లో అనువైన ప్రాంతాల్లో అడ్డా సౌకర్యాలు కల్పించాలని, అదేవిధంగా కేరళ రాష్ట్రంలో ఏర్పాటు చేసిన సవారి యాప్ తరహా యాప్ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలులోకి తేవాలన్నారు. రవాణా రంగాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పడం కోసం కేంద్ర బీజేపీ ప్రభుత్వం మోటార్ వాహనాల చట్టాన్ని తీసుకువచ్చి దీనిలో భాగంగా పెంచిన ఇన్సూరెన్స్ ఫిట్నెస్ రోడ్డు టాక్స్ లైసెన్స్ చార్జీలను వెంటనే తగ్గించాలన్నారు. రెన్యూవల్ చార్జీలను విపరీతంగా పెంచిందని మరొపక్క పెట్రోల్, డీజిల్ ధరలు పెరుగుతున్న దీనివల్ల కార్మికులపై విపరీతమైన ఆర్థిక భారం పడుతుందన్నారు.ఈఎస్ఐ, పీఎఫ్, సౌకర్యాలు కల్పించాలని అన్నారు. ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీలో చర్చించి రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డుఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పబ్లిక్ ప్రైవేట్‌రోడ్డు, ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు కురుమూర్తి, జిల్లా ప్రధాన కార్యదర్శి పొదిల రామయ్య, రాజు, శ్రీరాములు, నాయకులు ఆనంద్, శివ, మహేష్, సాయికుమార్, రాము, కాజా, శివయ్య ప్రకాష్, వినోద్‌కుమార్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ రహిత అచ్చంపేటను సాధించుకుందాం

- మున్సిపల్ చైర్మన్, ఎడ్ల నర్సింహ గౌడ్

నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉత్తర్వులు, సూచనల మేరకు పట్టణంలో జనవరి 26 నుంచి ప్లాస్టిక్ కవర్ల వినియోగాన్ని పూర్తిగా నిషేధించినట్లు అచ్చంపేట మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నర్సింహ్మగౌడ్ పేర్కొన్నారు. ఆదివారం నిర్వహించిన సమావేశంలో అయన మాట్లాడుతూ ప్లాస్టిక్ కవర్లు, క్యారీ బ్యాగులతో పర్యావరణానికి హాని కల్గడమే కాకుండా క్యాన్సర్ వ్యాధికి గురవుతున్న రోగుల సంఖ్యా రోజు రోజుకు పెరిగిపోతుందన్నారు. జంతువులు ఈ ప్లాస్టిక్ కవర్లను తినడంతో మరణిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పరిసరాలు, పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు.

బయోడిగ్రేడబుల్ కవర్లను మాత్రమే వినియోగించాలి

ప్లాస్టిక్ కవర్లకు ప్రత్యామ్నాయంగా భారత ప్రభుత్వం డీఆండ్‌ఏ ఆమోదించిన మొక్కజొన్నతో తయారు చేసిన బయోడి గ్రేడబుల్ అన్ని రకాల కవర్లను పట్టణంలో అందుబాటులో ఉంచడం జరిగిందని, వాటిని మాత్రమే ఉపయోగించాలని కోరారు. వ్యాపారస్తులు ప్లాస్టిక్ కవర్ల విక్రయాలను నిలుపుదల చేసి మున్సిపల్ కౌన్సిల్ తీర్మానాన్ని ఆమోదిస్తూ సహక రిస్తున్నందున వారందరికీ అచ్చంపేట మున్సిపల్ కౌన్సిల్ నుంచి కృతజ్ఞతలు తెలిపారు. పట్టణ ప్రజలు, వ్యాపారస్తుల సహకారం పూర్తిస్థా యిలో కొనసాగించాలని కోరారు. ప్రభుత్వ ఉత్తర్వులను ఉల్లంఘించిన వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత, ప్లాస్టిక్ రహిత అచ్చంపేటను సాధించుకొని మన ఆరోగ్యాలను మనమే కాపాడుకుందామని పిలుపునిచ్చారు.

శివపార్వతుల కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి



మండల పరిధిలోని కల్వకోలులో ఆదివారం జరిగిన శివ పార్వతుల కల్యాణ మహోత్సవం పడిపూజ కార్యక్రమం నిర్వహించారు. శివ స్వాముల ఆహ్వాన మేరకు శివపార్వతుల కల్యాణోత్సవంలో పడిపూజలో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి గంగినేని అభిలాషరావు పాల్గొని శివస్వాముల ఆశీర్వాదం పొందారు. అనం తరం ఆయన మాట్లాడుతూ.. కొల్లాపూర్ నియోజకవర్గ ప్రజలంతా పాడి పంటలతో, ఆయురారోగ్యంతో కలిసిమెలిసి సుభిక్షంగా ఉండాలని కోరినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

గువ్వలకు హ్యాట్రిక్ సాధ్యమేనా..?

- వ్యవహార శైలితో పెరుగుతున్న వ్యతిరేకత

నవతెలంగాణ -అచ్చంపేట





నల్లమల్ల ప్రాంతం అచ్చంపేట నియోజకవర్గం ఎస్సీ రిజర్వుడు నియోజ కవర్గం 1965 నుంచి 2018వరకు జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో ఇప్పటివరకు ఏ అభ్యర్థి మూడుసార్లు విజయం సాధించలేదు. భారత రాష్ట్ర సమితి అభ్యర్థి గువ్వల బాలరాజు రెండుసార్లు వరుసగా విజయం సాధించారు. వచ్చే ఏడాదిలో జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో గువ్వల బాలరాజు హ్యాట్రిక్ సాధ్యమేనా...? అని రాజ కీయ విశ్లేషకులు, చర్చించుకుంటున్నారు. కచ్చితంగా హాట్రిక్ సాధించి చరిత్ర సృష్టిస్తారని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు చెప్పుకుంటున్నారు. కానీ హుజు రాబాద్ ఎన్నికల సమయంలో ఈటల రాజేందర్ గెలిస్తే.. రాజీనామా చెస్తా చెప్పడం. కొందరు ఫోన్‌చేసి ఎప్పుడు రాజీనామా చేస్తున్నారని అడగడం, వాయిస్ రికార్డులను సోషల్ మీడియాలలో పోస్టు చేశారు. ఇటీవల ఎమ్మెల్యేల ఎర కేసులో గువ్వల బాలరాజు ఉన్నారు. బీజేపీ పార్టీకి చెందిన కొందరి గువ్వల కు ఫోన్‌చేసి వందకోట్లకు ఏలా అమ్ముడు పోయావు అంటూ అడిగారు. ఈ సందర్భంలో వారి తో ఎమ్మెల్యే మాట్లాడిన మాటలు రికార్డులను సోషల్ మీడియా లలో ప్రచారం చేశారు. అదేవిధంగా బీఎస్పీ అధ్యక్షుడు అర్ఎస్ ప్రవీణ్ కుమార్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం బీఎస్పీ ఆధ్వర్యంలో అచ్చంపేటలో గువ్వల వ్యతిరేకంగా నిరసనలు చేశారు. దిష్టిబొమ్మలు దగ్ధం చేశారు. బాలరాజు వ్యవహార శైలి కారణంగా నియోజకవర్గంలో వ్యతిరేకత పెరుగుతుందని హాట్రిక్ సాధ్యం కాదని పలువురు చర్చించుకుంటున్నారు. 1967, 1972లలో జరిగిన అసెంబ్లి ఎన్నికలలో రెండుసార్లు వరుసగా మహేంద్రనాథ్ గెలుపొందారు. అదేవిధంగా 1994, 1999 లలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో వరుసగా రెండుసార్లు పి.రాములు ఎమ్మెల్యేగా గెలుపొందారు. హాట్రిక్ సాధ్యం కాలేదు. 2014, 2018 లలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో గువ్వల బాలరాజు వరుసగా రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలు పొందారు. వచ్చేఏడాది జరిగే అసెంబ్లీ ఎన్నికలలో హ్యాట్రిక్ సాధించడానికి అవకా శాలు ఉన్నాయి. ఎమ్మెల్యేగా గువ్వల గెలిస్తే..! 60 ఏళ్ల చరిత్రలో హాట్రిక్ గెలుపు గువ్వల చరిత్ర సృష్టిస్తాడు. గతంలో రెండు రాజకీయ పార్టీల నుంచి ఇద్దరు వ్యక్తు లు మాత్రమే ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటీలో ఉండే వారు. ప్రస్తుతం రాష్ట్రంలో మారిన రాజకీయాలలో భాగంగా అరుమంది అభ్యర్థులు పోటీ చేయనున్నారు. దీంతో వచ్చే అసెంబ్లీ ఎన్నికలు గెలుపు ఓటములను అంచనా వేయలేక పోతు న్నా రు. మొత్తంగా నల్లమల్లలో గవ్వల బాలరాజుకు హాట్రిక్ సాధ్యమా..!

చర్చ ముమ్మరంగా జరుగుతుంది.

అచ్చంపేట ఎమ్మెల్యేలు 1962లో కె. నాగన్న, 1967లో పుట్టపాక మహేంద్రనాథ్ 1972లో పుట్టపాక మహేంద్రనాథ్ 1978లో అర్ఎం మనోహర్ 1983 లో పుట్టపాక మహేంద్రనాథ్, 1989లో డి కిరణ్ కుమార్, 1994లో పి.రాములు, 2004లో డాక్టర్ వంశీకృష్ణ, 2009లో పి. రాములు, 2014లో గువ్వల బాలరాజు, 2018లో గువ్వల బాలరాజు ఎమ్మెల్యేలుగా గెలుపొందారు. అచ్చంపేటను పాలించారు.

అర్హులందరికీ డబుల్ బెడ్రూం ఇవ్వాలి

- జిల్లా ప్రధాన కార్యదర్శి వర్ధం పర్వతాలు



నవ తెలంగాణ -కందనూలు

పట్టణంలోని అర్హులైన పేదలందరికీ డబల్ బెడ్‌రూమ్ ఇండ్లు ఇవ్వాలని సీపీఎం జిల్లా ప్రధాన కార్యదర్శి వర్ధం పర్వతాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ప్రజా సంఘాల ఐద్వా, సీఐటీయూ, కేవీపీఎస్ ఆధ్వర్యంలో పట్టణంలోని వివిధ కాలనీలో ఏడు వార్డులో బూడుగజంగాలు కాలనీలలో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పట్టణంలోని చాలా మంది పేదవారు ఇండ్లులేక గుడిసెలలో రేకుల షెడ్యూల్లో జీవనం కొనసాగిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. స్వాతంత్రం వచ్చి ఇన్ని సంవత్సరాలు గడిచిన నేటికీ ఇండ్లు లేక జాగలేక డేరలు వేసుకొని వర్షాకాలం వచ్చిందంటే వీరి బతుకులు దుర్భారంగా ఉంటాయని అన్నారు. ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా ప్రకటించిన డబల్ బెడ్‌రూమ్ ఇండ్లు ఇప్పటివరకు పంపిణీ చేయకపోవడం విడ్డూరమని ఆయన విమర్శించారు. అదేవిధంగా స్థలం ఉండి ఇంటిని నిర్మించుకోవడానికి రూ. 5 లక్షల రుణం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. వీటిలో ఎటువంటి రాజకీయం చేయకుండా నేరుగా నిజమైన లబ్ధిదారులకే డబల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ చేయాలని ఆయన అన్నారు. సర్వే చేసిన సందర్భంగా వచ్చిన వ్యక్తిగత దరఖాస్తులు తీసుకొని ఈ నెల 6న జరిగే ధర్నాకు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐద్వా మహిళా సంఘం జిల్లా కార్యదర్శి కే గీత, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు అంతటి కాశన్న, లబ్ధిదారులు ఎల్ల స్వామి, రామాంజనేయులు, మల్లయ్య, లక్ష్మమ్మ, ఎల్లమ్మ రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా స్వామివారి రథోత్సవం

నవతెలంగాణ - పెంట్లవెల్లి

మండల కేంద్రంలో భక్తి శ్రద్ధలతో వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం వైభవంగా రథోత్సవ కార్యక్రమాన్ని వెంకటేశ్వర స్వామి దేవాలయం ఫౌండర్ ట్రస్టీ చైర్మన్ జంగ జీవన్ కుమార్ ఆధ్వర్యంలో పెంట్లవెల్లి గ్రామ పురవీధుల్లో స్వామివారి రథాన్ని ఊరేగించారు. ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి హాజరై రథాన్ని ప్రారంభించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ ని యోజకవర్గ ప్రజలపై స్వామివారి ఆశీస్సులు ఎల్లప్పుడు ఉండాలని వెంకటేశ్వర స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు. భక్తులు, చుట్టూ పక్కల గ్రామాల మహిళలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ మొక్కులు తీర్చుకున్నారు. శ్రీవారి వివిధ రూపాల్లో కార్యక్రమాలు ఇంకా రెండు రోజులపాటు జరుగుతాయని ట్రస్ట్ చైర్మన్ జీవన్ కుమార్ తెలిపారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సువర్ణమ్మ రామన్ గౌడు, జెడ్పీటీసీ చిట్టెమ్మ ,సురేందర్ గౌడ్, ఎంపీపీ ఉమామహేశ్వరి, రాజేష్, ఎంపీటీసీ సుమలత, శేషు, వైస్ ఎంపీపీ హనుమంతు, జిల్లా కోఆప్షన్ మెంబర్ మతిన్, మండల కో-ఆప్షన్ మెంబర్ అబ్దుల్ హుసెన్, డైరెక్టర్ రఫీ, బీజేపీ నాయకులు ఎల్లేని సుధాకరవు, సీఐ యాలాద్రి, ఎస్ఐ రమేశ్వర్‌రెడ్డి, ఏఎస్ఐ చంద్రయ్య, రమ జయాదవ్, ఆయా గ్రామాల ప్రజలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



కేంద్ర బడ్జెట్ పెట్టుబడిదారులకు అనుకూలం

- సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు

నవతెలంగాణ - నారాయణపేట టౌన్

దేశంలో బడా పెట్టుబడిదారులకు అనుకూలంగా కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెట్టిందని సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సీపీఐ ఎంఎల్ ప్రజా పంథా పార్టీ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ ఎంఎల్ ప్రజా పంథా రాష్ట్ర కార్యదర్శి మాట్లాడుతూ నారాయణపేట - కొడంగల్ ఎత్తిపోతల పథకం చేపట్టాలని, పేదలకు ప్రభుత్వం కేటాయించిన పట్టా భూములలోనే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ బడ్జెట్ పూర్తిగా ప్రజా వ్యతిరేకమైనదని, బడ్జెట్లో ఉపాధి సంగతి ఊసే లేదన్నారు. రోజురోజుకు కొనుగోలు శక్తి పడిపోతున్నదని, రైతులకు గిట్టుబాటు ధర లేదని ఉపాధి కోల్పోయిన కార్మిక వర్గానికి ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. బ్యాంకుల దగ్గర అప్పులు తీసుకుని కట్టకుండా బకాయి దారులుగా పడిన పెట్టుబడిదారులకు కేంద్ర ప్రభుత్వం ఇప్పటిదాకా 12 లక్షల కోట్లు రుణమాఫీ చేసిందన్నారు. పెట్టుబడిదారులను ఇంకా ధనవంతులుగా మార్చే పని కేంద్ర ప్రభుత్వం చేస్తున్నదని అన్నారు. పేదలు మరింత పేదలుగా తయారవుతున్నా పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. దీంతో భారతదేశంలో ఆర్థిక సంక్షోభం ఏర్పడే పెను ప్రమాదం దాపురించిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అనేక ప్రభుత్వ రంగాలను ఆదాయాన్ని అంబానీ తదితర పెట్టుబడిదారులకు అమ్ముతున్నారన్నారు.

ప్రజల అవసరాలు బీజేపీ ప్రభుత్వం గాలికి వదిలేస్తుందన్నారు. పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్, నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్న పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రాంత ప్రజ లకు సాగునీరు అందివాలని ప్రజాపంతా పార్టీగా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను డి మాండ్ చేశారు. పేటలో గత 22 సంవత్సరాల క్రితం నాటి ప్రభుత్వం నిరు పేదలకు ఒక్కొక్కరికి వంద గజాల స్థలాన్ని 67 సర్వే నంబర్లు వల్లంపల్లి శివారు, 350 మందికి మరియు 48 సర్వే నంబర్లలో 650 మందికి ఇండ్ల పట్టాలు ఇవ్వ డం జరిగిందని రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి పేరిట పేద ప్రజలకు గత ప్రభుత్వం కేటాయించిన ఇళ్ల స్థలాలను గుంజుకోవడం సరైనది కాదని వాపోయారు. ఈ ఆలోచనను స్థానిక ఎమ్మెల్యే ఎస్ రాజేందర్ రెడ్డి విరమించుకోవాలని కోరారు. ఆ స్థలంలోనే బీదవారికి డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు నిర్మించి ఇవ్వాలన్నారు. కా ర్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, రాష్ట్ర నాయకులు రమ ,కృష్ణ ఎం. హన్మేష్, జిల్లా కార్యదర్శి బీ. రాము తదితరులు పాల్గొన్నారు.



సస్యరక్షణ చర్యలు చేపడితే సత్ఫలితాలు పొందొచ్చు

- రైతులకు అవగాహన కల్పించిన రావేప్ విద్యార్థులు



నవతెలంగాణ - తిమ్మాజిపేట

రైతులు వ్యవసాయ పొలాలలో యాజమాన్య పద్ధతులు పాటిస్తే సస్యరక్షణ చర్యలు చేపడితే పంట దిగుబడితో సత్ఫలితాలు పొందవచ్చని రావేప్ విద్యార్థులు అన్నారు. మండల పరిధిలోని ఆవంచలో ఆదివారం గ్రామ పంచాయతీ దగ్గర రైతులకు అవగాహన సమావేశం నిర్వహించారు. మీరు నాచు నివారణకు పొలాన్ని కలియబెట్టాలి, అదేవిధంగా నారుమల్లను ఆడప దడప ఆరబెట్టాలన్నారు. పొలాలలో చౌడు లేదా జింకులోపు ఉంటే ఆకులపై ఎర్రని మచ్చలు కనిపిస్తాయన్నారు. ఎర్ర మచ్చల నివారణకు కలుపు తీసిన తర్వాత ఎకరానికి 25 నుంచి 30కిలోల యూరియా వేయాలన్నారు. కార్బడ జమ్ 25శాతం మ్యాంకోజబ్ 50శాతం స్పిరిట్ పొడిని కలిపి బురద మల్లలో చల్లాలన్నారు. జింక్ సల్ఫేట్ సరిపడా నీళ్లలో కలిపి ఐదురోజులు వ్యవధిలో రెండు మార్లు పిచికారి చేయాలన్నారు. ఈ యాసంగిలో పంటలకు కొన్ని ప్రాంతాల్లో మోగి పురుగు సోకే అవకాశం ఉందని సస్యరక్షణ చర్యలు చేపట్టి నివారించుకోవచ్చన్నారు. నాటు వేసే సమయంలో నారు యొక్క కొనలు తుంచి వేయాలని సూచించారు. దీంతో పురుగు నివారణ చేయవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు సురేందర్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, మోనాచారి, రావేప్ విద్యార్థులు పవిత్ర, భవ్య, హారిక, మెహరాజ్, సంధ్య, శిరీష, పలువురు రైతులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో రేకుల ఇల్లు దగ్ధం

- లక్ష రూపాయల ఆస్తి నష్టం

పెద్దకొత్తపల్లి- నవ తెలంగాణ



మండలంలోని చిన్న కొత్త పల్లిలో ఆదివారం సాయంత్రం ఏడు గంటల సమయంలో తిప్పరాజు చంద్రమౌళి రేకుల ఇల్లు కావడంతో ఇల్లు పూర్తిగా కాలిపోయిందని, దాదాపు రూ. లక్ష రూపాయల ఆస్తి నష్టం జరిగినట్లు బాధితుడు తెలిపారు. ఇంట్లో ఉన్న ఫ్రిడ్జ్, వంట సామాగ్రి, బట్టలు, బియ్యం, తదితర వస్తువులు పూర్తిగా కాలిపోయాయని బా ధితులు తెలిపారు. ఈ విష యం తెలిసిన గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు విష్ణువర్ధన్‌యాదవ్ ద్వారా కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డికి తెలియజేయగా ఆయన వెంటనే స్పందించి బాధితునికి డబుల్ బెడ్రూం ఇల్లు, అలాగే ప్రభుత్వపరంగా ఆర్థిక సాయం అందజేయడానికి కృషిచేస్తామని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ఆపదలో ఉన్న తిప్పరాజుల చంద్రమౌళి అదేవిధంగా గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షుడు విష్ణువర్ధన్ యాదవ్, ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

బీరప్ప బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ఎంపీ



నవతెలంగాణ- వంగూరు

మండలంలోని రంగాపూర్‌లో కోప్పునూరి వారి శ్రీ ఎల్లమ్మ బీరప్ప బ్రహ్మోత్సవాల్లో ఎంపీ రాములు, జెడ్పీటీసీల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోతుగంటి భరత్ ప్రసాద్ పాల్గొని అమ్మవారికి కలిసి ప్రత్యేక పూజలు చేసి ప్రజలుఅందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఆనంద్ రెడ్డి, అంకు సురేందర్, మేకల కృష్ణయ్య, సాయి, నరసింహారెడ్డి, డొక్కు వెంకటయ్య, సాయిబాబు, లక్ష్మయ్య ఆంజనే యులు, చంద్రమౌళి, బొందయ్య, మల్లయ్య మహేష్ పాల్గొన్నారు.

టీయూడబ్ల్యూజే మహాసభను జయప్రదం చేద్దాం

నవతెలంగాణ - కందనూలు

జిల్లా కేంద్రంలో టీయూడబ్ల్యూజే ఉమ్మడిజిల్లా మహాసభ నిర్వహించనున్న ట్లు ఆ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి అబ్దుల్లాఖాన్, యూనియన్ నేతలు చందు నాయక్, దినకర్‌రావు, నాగశేషయ్య, అహ్మ దుల్లా ఖాన్, నేషనల్ స్టేట్ కౌన్సిల్ సభ్యు లు ఎండీ రావుఫ్, నాగశేషయ్య, అచ్చంపేట శీను, చంద్రశేఖర్‌రావు, రాజేష్‌గౌడ్, తిప్పర్తి విజయ్‌కుమార్ తెలిపారు. మంగళవారం ఉదయం 10గంటలకు జిల్లా కేంద్రంలోని శ్రీపురం రోడ్డులో రూబీ గార్డెన్‌లో సభ ప్రారం భమవు తుందన్నారు. అం తకు ముందు ఉయ్యాలవా సమీపంలో జర్నలిస్టులకు కేటాయించిన నాలు గు ఎకరాల స్థలంలో జర్న లిస్టు భవన్‌కు మంత్రులు నిరంజన్‌రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, మీడియా అకాడమీ చైర్మన్ అల్లంనారాయణ, ఎంపీరాములు, ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు, ఎమ్మెల్యేలు మర్రి జనార్ధన్‌రెడ్డి, బీరం హర్షవర్ధన్ రెడ్డి, జైపాల్ యాద వ్, ఆందోల్ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్, ఎమ్మెల్సీలు కసిరెడ్డి నారాయణరెడ్డి, కూ చుకుళ్ల దామోదర్‌రెడ్డిలు పూజ నిర్వహిస్తారని వారు తెలిపారు. అనంతరం పట్టణంలోని రూబీ గార్డెన్స్‌లో జరిగే మహాసభలకు వీ రు ముఖ్యఅతిథులుగా హాజరై ప్రసంగి స్తారని వారు తెలిపారు. ఉమ్మడి మహబూబ్‌నగర్‌జిల్లా నుంచి నాగర్‌కర్నూల్ జిల్లా జర్నలిస్టులు పెద్ద ఎత్తున హాజరై సభలను విజయ వంతంచేయాలని విజ్ఞప్తి చేశారు. వీరితోపాటు నాయకులు ఉమాశంకర్, వెంకట స్వామి, ఖానాపురం ప్రదీప్ పాల్గొన్నారు.

మినీ ఫంక్షన్ హాల్‌కు శంకుస్థాపన

పెంట్లవెల్లి: మండలంలో వెంకటేశ్వర స్వామి ఆలయానికి సంబంధించిన మినీ ఫంక్షన్ హాల్‌కు ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి, ఆలయ ట్రస్ట్ చైర్మన్ జీవన్ కుమార్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఫౌండర్ ట్రస్టు చైర్మన్ జంగా జీవన్‌కుమార్ కోరిక మేరకు.. రూ.20 లక్షలతో మినీ ఫంక్షన్ హాల్ మంజూరు చేసి శంకుస్థాపన చేసి ఆలయ పునర్నిర్మాణం చేపట్టాలన్నారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సువర్ణమ్మ, టీఆర్ ఎస్ నాయకులు సురేందర్‌గౌడ్, రాజేష్, మల్లేశ్వర సర్పంచ్ నాగరాజు, జటప్రోలు సర్పంచ్ ఎస్కే ఖాజా, హనుమంతు పాల్గొన్నారు.